ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18.07.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో రైతు రుణమాఫీ కింద మొదటి విడతగా లక్ష రూపాయల లోపు నగదును ఈ సాయంత్రాని రైతుల ఖాతాలో జమ చేస్తారు.
2. రుణ మాఫీ మొత్తాన్ని పాత రుణం కింద జమ చేసుకుని రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బ్యాంకర్లను కోరారు.
3. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీల మేరకు రెండు లక్షల రూరపాయల రుణాలను వెంటనే మాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.
4. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి మట్టం పెరుగుతోంది.

రుణ మాఫీ-Dy CM:

పంట రుణాల మాఫీ నేపథ్యంలో , ప్రభుత్వం విడుదల చేసిన మొత్తాన్ని రుణం క్రింద జమ చేసుకొని, రైతులకు కొత్త రుణాన్ని వెంటనే మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ తన క్యాంపు కార్యాలయంలో ఈ ఉదయం రుణ మాఫీ పై బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ , తమ పార్టీ ఎన్నికల హామీ మేరకు 2 లక్షల రూపాయిల వరకు పంట రుణాల మాఫీని అమలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన ధోరణి వల్ల రుణమాఫీపై పలువురికి అనుమానాలు న్నాయనీ, ప్రస్తుతం ప్రభుత్వం తలపెట్టిన రుణమాఫీ బ్యాంకులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ రుణ మాఫీ పధకాన్ని ఆగస్ట్ కల్లా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రైతు పంటరుణాన్ని బాకీ పడ్డట్లైతే వారికి ఈ మొత్తాన్ని రుణం క్రింద జమ చేసుకొని , కొత్త రుణాన్ని వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులు పాటించని బ్యాంకులను ఉపేక్షించేది లేదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

-------MSL

రుణాల మాఫీ (లీడ్)

రాష్ట్రంలో రైతు రుణమాఫీని మూడు దశల్లో అమలు చేయాలన్న నిర్ణయం మేరకు మొదటి విడత కింద లక్ష రూపాయల లోపు నగదును ఈ సాయంత్రానికల్లా రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. లక్షన్నర రూపాయల రుణమాఫీని ఈ నెలాఖరుల కల్లా, వచ్చే నెల మొదటి వారంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇందుకోసం వ్యవసాయం శాఖ అన్ని జిల్లాల్లో రుణ మాఫీ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

పంట రుణాలు-బీఆర్ఎస్

కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రణాళికలో చేప్పినట్లు , 2 లక్షల రూపాయిల వరకు పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ డిమాండు చేసింది. రుణమాఫీ పేరిట రైతులను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మభ్య పెడుతోందని ఆ పార్టీ ఆరోపించింది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు K తారక రామారావు సామాజిక మాధ్యమం వేదికగా ఈ విషయం పేర్కొంటూ, రైతు బంధు కార్యక్రమం కింద గత నెలలో ఇవ్వాల్సిన ఏడు వేల కోట్ల రూపాయిలను పంట ఋుణ మాఫీ కార్యక్రమానికి దారి మళ్ళించినట్లు ఆరోపించారు. 40 లక్షల మంది పైగా రైతులు లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎంపిక చేస్తున్నట్లు ఆరోపించారు.

---MSL

రుణమాఫీ-మంచిర్యాల

మంచిర్యాల జిల్లాలో రుణమాఫీ పథకం కింద 28 వేల 926 మంది రైతులను అధికారులు గుర్తించారు.వారిలో అత్యధికంగా జన్నారం మండంలంలో 4 వేల 283 మంది , అతి తక్కువగా మంచిర్యాల మండలంలో 109 మంది ఉన్నారు. లక్ష రూపాయలలోపు వారికి ఈ సాయంత్రానికి నగదు ఖాతాల్లో జమఅవుతుందని వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు.
పీటీసీ...మంచిర్యాల

రుణమాఫీ-సంగరెడ్డి

సంగారెడ్డి జిల్లాలో 51 వేల164 మంది రైతులు రుణమాఫీ ప్రయోజనం పొందుతారు. మొదటి విడతగా లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ అవుతాయి. జిల్లాలోని డాకూర్ గ్రామంలో ఈ సాయంత్రం జరిగే రైతు రుణమాఫీ సంబరాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పాల్గొంటారు.

పీటీసీ..సంగారెడ్డి

రుణమాఫీ-నిర్మల్

నిర్మల్ జిల్లాలో మొదటి విడత రుణమాఫీ కింద 30 వేల 106 మంద రైతులకు ప్రయోజనం కలుగుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మిగతా రైతులకు రెండు మూడు విడతలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు.

పీటీసీ...నిర్మల్

రుణమాఫీ –వరంగల్

వరంగల్ జిల్లాలో లక్ష రూపాయలు లోపు రుణాలు గల 22 వేల 061 మంది రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

పీటీసీ..వరంగల్

రుణమాఫీ-ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లాలో రుణమాఫీ కింద తొలి విడతలో 18వేల 739 మంది లక్ష రూపాయల వంతున లబ్ధి పొందుతారని అధికారులు తెలిపారు. రుణ మాఫీకోసం జిల్లాలో 17 రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేసింది.

పీటీసీ...ఆదిలాబాద్

సంపూర్ణ అభియాన్

సంపూర్ణత అభియాన్ కింద నిర్మల్ జిల్లాలోని పెంబి మండల కేంద్రం ఎంపికైంది. ఈ ఈ పథకం కింద జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాలలకు విద్యుత్ సౌకర్యంతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్టు మండల విద్యాధికారి మధుసూదన్ తెలిపారు. దీనిపై ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ....

బైట్

పీటీసీ..నిర్మల్

మెడికల్ డివైజెస్ పార్క్:

హైదరాబాద్ సమీపంలోని సుల్తాన్ పూర్ మెడికల్ డివైజెస్ పార్క్ లో ఉత్పత్తి ప్రారంభం కావటంపై బీఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కె. తారక రామారావు ట్విటర్ వేదికగా సంతోషాన్ని పంచుకుంటూ , ఆ పార్క్ లో ఏర్పాటైన ఒక సంస్థ ఉత్పత్తి చేసిన స్టెంట్ లు మొదటిసారిగా మార్కెట్ కు వచ్చినట్లు పేర్కొన్నారు.

------MSL

బోనాలు

హైదరాబాద్ పాతబస్తీలో రేపటి నుంచి బోనాలు నిర్వహిస్తారు. లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంతో పాటు ఉప్పుగూడ , గౌలిపురా, మీరాలంమండి, హరిబౌలి తదితర ఆలయాలను ఇందుకోసం అలకంరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవాంఛనీయ సంఘటలను చోటు చేసుకోకుండా పోలీసు బలగాలు మోహరిస్తున్నారు.

డెస్క్

డీఎస్సీ

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ పరీక్షలు ఈ రోజు ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 5వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. 11 వేల 62 ఉఫాధ్యాయ ఖాళీలను భర్తీ చేయవలసి ఉండగా, 2 లక్షల 79 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోటీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 59 కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

డెస్క్

భద్రాద్రి-గోదావరి

గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రంలోని జలాశయాల్లోకి భారీగా నీరు చేరుతోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నిన్నటి వరకు 13

అడుగులుగా ఉన్న నీటి మట్టం ఈ ఉదయానికి 19.4 అడుగులకు చేరింది. గోదావరి స్నాన ఘట్టాల వరకు వరద నీరు వచ్చి చేరింది. ఛత్తీస్ ఘడ్ లో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు జలాశయానికి కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు అధికారులు, 12 గేట్లను ఎత్తి సుమారు 14వేల క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పీటీసీ...భద్రాద్రి కొత్తగూడెం

కృష్ణా-వరద నీరు

కృష్ణా నదికి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా కర్ణాటకలోని నారాయణపూర్ జలాశయానికి పెద్ద ఎత్తున నీరు చేరుతోంది. అదనపు నీటిని దిగువకు వదులుతున్నారు. ఈ జలాశయం పూర్తి సామర్థ్యం 37 టీఎంసీలు కాగా ఇప్పటికే 30కి పైగా టీఎంసీల నీరు నిల్వ ఉంది. విడుదల చేసిన నీరు ఈ సాయంత్రానికి రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల్ జిల్లాలోని జూరాలకు చేరే అవకాశం ఉందని అధికారవర్గాలు తెలిపాయి. కాగా జూరాల ప్రాజెక్టులో విద్యుదుత్పని ప్రారంభించారు.

ఇలా ఉండగా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో నిన్న వర్షాలు కురిశాయి. ఈరోజు ,రేపు నిజామాబాద్, నిర్మల్, అఫిఫాబాద్, కొత్తగూడెం,ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, మహబూబ్ నగర్ , గద్వాల్, నారాయణపేట జిల్లాల్లో అతి భారీ వర్షలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ పది జిల్లాలకు అరెంజ్ , ఇతర జిల్లాలకు ఎల్లో అలెర్ట్ లను జారీ చేశారు.

డెస్క్

టెస్కో

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు టెస్కో 9 కోట్ల 50 లక్షల విలువైన వస్త్రాల ఉత్పత్తి ఆర్డర్లను ఇచ్చిందని , చేనేత జౌళి శాఖ అధికారి ఎడి మిట్ట కోల సాగర్ తెలిపారు.

సంక్షేమ శాఖలకు సంబంధించి అవసరమైన వస్త్ర ఉత్పత్తి కోసం సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు 18 లక్షల మీటర్లు ఆర్డర్లు వచ్చాయని చెప్పారు.

పీటీసీ...రాజన్న సిరిసిల్ల